క్లుప్తంగా

సీపీఆర్‌పై శిక్షణ



ఇందల్వాయి: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సీపీఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్), ఏఈడీ (ఆటోమెటిక్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మలేరియా అధికారి తుకారం రాథోడ్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణు సీపీఆర్‌పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గుండె పనిచేయడం అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు ఆరోగ్య సిబ్బంది సీపీఆర్ చేయాలని సూచించారు. బాధితుల ఛాతిని సూచించిన విధంగా నొక్కడం ద్వారా గుండె తిరిగి పని చేసే అవకాశం ఉందన్నారు. హెచ్‌ఈవో శంకర్, పీహెచ్‌ఎస్ ఎలిజిబెత్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి



సిరికొండ: రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా సరఫరా చేయాలని ప్రగతిశీల మహిళ సంఘం, పీవైఎల్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో వారు సంతకాల సేకరణ చేపట్టారు. కుటుంబానికి సరిపోయే పన్నెండు రకాల సరుకులతో పాటు ఒక్కొక్కరికి కేంద్రం ఐదు కేజీలు, రాష్ట్రం ఐదు కేజీల సన్న బియ్యం ఇవ్వాలన్నారు. పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ పిట్ల రమ, కార్యదర్శి పుష్పలత, గంగామణి, శశికళ, పీవైఎల్ నాయకులు అనీస్, సురేష్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టీఎన్‌జీవోలు



సుభాష్‌నగర్: వేల్పూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని శనివారం టీఎన్‌జీవోస్ నూతన కార్యవర్గ నాయకులు కలిశారు. భారీ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని అహర్నిశలు కృషి చేసి విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన మంత్రిని టీఎన్‌జీవో పక్షాన సత్కరించారు. అదేవిధంగా టీఎన్‌జీవో ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ మంత్రికి పరిచయం చేశారు. కార్యదర్శి నేతికుంట శేఖర్, మాజీ కార్యదర్శి సంఘం అమృత్‌కుమార్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఉన్నారు.

'రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్'ను..

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను శనివారం హైదరాబాద్‌లో జిల్లా నాయకులు కలిశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ పదవి ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు, నిజామాబాద్ బీఆర్‌ఎస్‌వీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, గులాబ్ సింగ్, ప్రణవ్‌గౌడ్‌లు ఉన్నారు.

నగరంలో ఇఫ్తార్‌విందు



ఖలీల్‌వాడి: నగరంలోని పూలాంగ్ ప్రాంతంలో శనివారం కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి ఆయూబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, నరాల రత్నాకర్ పాల్గొన్నారు.

'ఇంటింటికీ బీజేపీ' విజయవంతం

సుభాష్‌నగర్: జిల్లాలో నిర్వహించిన 'పల్లె పల్లెకూ ఓబీసీ – ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి స్వామి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఓబీసీల కోసం అమలుజేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించామని పేర్కొన్నారు. అదేసమయంలో రాష్ట్రంలోని బీసీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో అణచివేతకు గురిచేసిందని, బీసీ సంక్షేమ శాఖ ఉందన్న సోయి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోయిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఓబీసీల మద్దతు బీజేపీకి ఉంటుందని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి





నగరంలోని షాపింగ్‌మాల్‌లో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారులు.. మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న సిబ్బంది



ఇందల్వాయిలో కరపత్రాలను అందజేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఇందల్వాయి: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గన్నారం అగ్నిమాపక కేంద్రం అధికారి కాంతారావు పేర్కొన్నారు. ఇందల్వాయిలో శనివారం గన్నారం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా శాఖ అధికారులు ప్రజలకు అగ్ని ప్రమాదాలు– తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కరపత్రాలు అందజేశారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ.. వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వంట ముగియగానే గ్యాస్ సిలిండర్లను ఆఫ్ చేయాలని, పంటపొలాల్లో మధ్యాహ్నం నిప్పు పెట్టవద్దని, నివాస ప్రాంతాల్లో గడ్డివాములు పెట్టవద్దని సూచించారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే 101కి ఫోన్ చేయాలన్నారు.

నగరంలో అగ్నిమాపక శాఖ విన్యాసాలు

ఖలీల్‌వాడి: నగరంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, కంఠేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న షాపింగ్‌మాల్స్ వద్ద శనివారం అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు చేశారు. అలాగే అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎలా తప్పించుకోవాలి, సిలెండర్, వాటర్ విన్యాసాలు చేసి, వాటితో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్నిమాపక కేంద్రం అధికారి నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మరమ్మతులు చేసేదెప్పుడు?

- నగరంలోని 37, 39 డివిజన్లలో శిథిలావస్థకు చేరిన డ్రైయినేజీ
- మరమ్మతులు చేపట్టని నగర కార్పొరేషన్ అధికారులు



కూలిపోతున్న డ్రైయినేజీ సైడ్‌వాల్స్



కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నగరంలోని అంబేడ్కర్ కాలనీ, ఓల్డ్ ఎన్‌జీవోస్ కాలనీల నడుమ నిర్మించిన పెద్ద డ్రైయినేజీ కాలువ శిథిలావస్థకు చేరింది. దీంతో మురిగునీరు పారకానికి అంతరాయం కలుగుతోంది. పలుచోట్ల డ్రైయినేజీ కోతకు గురవడంతో నీరంతా ఖాళీ స్థలాల్లోకి వచ్చి చేరుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా కార్పొరేషన్ అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

మంచినీటి కాలువ.. మురికి కాలువగా..

కొన్ని సంవత్సరాల కిందట ఈ కాలువను మంచినీటి కోసం వినియోగించే వారు. ఖిల్లా పెద్దమ్మ చెరువు నుంచి మంచినీరు వచ్చేదని, కాలక్రమేనా జన సాంద్రత పెరగడంతో దీనిని డ్రైయినేజీగా మార్చేసినట్లు స్థానికులు చెబున్నారు. ప్రస్తుతం ఒక పక్క కాలువ శిథిలావస్థకు చేరడం, మరోపక్క కాలనీ ప్రజలు చెత్తనంతా ఇదే డ్రైయినేజీలో వేయడంతో వ్యర్థాలు పేరుకుపోయి, మురికి నీరు దిగువకు వెళ్లకుండా నిలిచిపోతుంది. దీంతో నివాసాల్లోకి దుర్వాసన వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. అయినా పారిశుధ్య సిబ్బంది కాలువను శుభ్రం చేయడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కొలిక్కి రాని సమస్య..

నగరంలోని 37, 39 డివిజన్లు పక్కపక్కనే ఉండడంతో పాటు అంబేడ్కర్ కాలనీ, ఓల్డ్ ఎన్‌జీవోస్ కాలనీల మీదుగా ఈ కాలువ నిర్మించి ఉంది. రెండు కాలనీల మధ్య ఉండటంతో ఈ సమస్య అంత త్వరగా పరిష్కారం కావడం లేదు. రెండు డివిజన్ల కార్పొరేటర్లు ఒక్కటై పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కార్పొరేషన్ అధికారుల దృష్టిలో ఉన్నా కూడా జంట సమస్యను కొలిక్కి తేవడం లేదు. అయితే, కూడుకుపోతున్న కాలువలో కొంత మట్టుకే ఇటీవల మరమ్మతులు చేయించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన చోట కూడా పనులు చేయించి, కాలువను సరిచేయించాలని రెండు కాలనీల ప్రజలు కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం..

అంబేడ్కర్ కాలనీ, ఓల్డ్ ఎన్‌జీవోస్ కాలనీల మధ్య నుంచి వెళ్తున్న డ్రైయినేజీ కాలువకు కొంతమేర మరమ్మతులు చేయించాం. మిగిలిన పనులను కూడా త్వరలో కలిసి పూర్తి చేస్తాం. ఏ సమస్య లేకుండా చూస్తాం.

–లత, ఉమారాణి, 39, 37 డివిజన్ల కార్పొరేటర్లు

దళారులను నమ్మి మోసపోవద్దు



సాంపల్లి తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మెంట్రాజ్‌పల్లి సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి సొసైటీ ఆధ్వర్యంలో సాంపల్లి, సాంపల్లి తండాలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,060, బి గ్రేడ్‌కు రూ.2,040 మద్దతు ధర లభిస్తుందన్నారు. సర్పంచులు అంతరెడ్డి మోహన్‌రెడ్డి, రాథోడ్ జగదీష్, ఎంపీటీసీ బిక్యానాయక్, సొసైటీ వైస్‌చైర్మన్ నవీన్, సీఈవో ప్రకాశ్‌జోషి, డైరెక్టర్లు, వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం



నిజామాబాద్ సిటీ: నగరంలో నిర్వహిస్తున్న విశ్వ శాంతి మహాయాగ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు రాంకిషన్‌రావు దంపతులు కల్యాణోత్సవములో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

సుభాష్‌నగర్: నగరంలోని విశ్వశాంతి మహాయాగ శాలను శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చండీయాగానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు పంచరెడ్డి ప్రవళిక, ఎర్రం సుధీర్, నాయకులు ప్రభాకర్, యాసాడ నర్సింగ్, పంచరెడ్డి శ్రీధర్, భాస్కర్, పవన్, హరీష్‌రెడ్డి, గజవాడ ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



జిల్లా పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం సభ్యులు శుక్రవారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షుడిగా కస్తూరి గంగారాజు, వైస్ ప్రెసిడెంట్‌లుగా శ్రీకాంత్(ఆర్మూర్), సాయిలు(బోధన్), పండరి(బాల్కొండ), శివనంద్(నిజామాబాద్‌అర్బన్), వెంకటేశ్(డిచ్‌పల్లి), జనరల్ సెక్రటరీ భాస్కర్, జాయింట్ సెక్రటరీలుగా రాజు(ఆర్మూర్), పూర్ణచందర్, రాం ప్రసాద్, ధర్మనంద్ (నిజామాబాద్), వేముల నితిన్(బోర్గాం), ట్రేజరర్‌గా శ్రీరాం మురళీ(నిజామాబాద్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ధోరణాల రవి(నిజామాబాద్), ప్రచార కార్యదర్శిగా సామల భూమేశ్వర్, మెంబర్లుగా రమేష్, కృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో త్రివేణి గంగాధర్, ఎస్‌ఆర్ సత్యపాల్, బిల్ల మహేష్, మురళి, కార్పొరేటర్ సిరిగదా ధర్మపురి, పెంటం దత్తాత్రి పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయండి



సిరికొండ: అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర రెండో మహా సభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ తెలిపారు. మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో శనివారం మహా సభల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. ఈ నెల 25నుంచి 27వరకు ఆలేరులో మహా సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకోవాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయానికి ఎరువులను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, శివయ్య, నడ్పెన్న, రాజన్న, రమేష్ పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత

ఇందల్వాయి: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు బండ రాములు ఇటీవల మృతిచెందాడు. దీంతో మృతుడి భార్య నర్సవ్వకు మంజూరైన రూ.5లక్షల రైతుబీమా చెక్కును శనివారం వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ అందజేశారు. ఉప సర్పంచ్ రాజేశ్వర్, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్త, సంతోష్, గంగాధర్, బాలయ్య ఉన్నారు.

వివాహిత అదృశ్యం

ఖలీల్ వాడి : నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ –3 కు చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ఎస్సై సాయినాథ్ తెలిపారు. ఈనెల 14 శుక్రవారం రోజున మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన కాసుల పద్మావతి(48) తిరిగి ఇంటికి రాలేదని ఆయన అన్నారు. భార్య ఆచూకీ కోసం భర్త శ్రీనివాస్ చుట్టుపక్కల, బంధువుల ఇంట్లో వెతికిన జాడ దొరకకపోవడంతో ఐదవ టౌన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిన వివాహిత బ్రౌన్ కలర్ చీర, రెడ్ కలర్ బ్లౌజ్ ధరించి ఉందని తెలిపారు. ఎవరైనా గుర్తుపడితే ఐదవ టౌన్ కు సమాచారం అందించాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి సందర్శన

బోధన్‌టౌన్(బోధన్) : బోధన్‌లోని ప్రభుత్వ జి ల్లా ఆస్పత్రిని వైద్య విధాన పరిషత్ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనర్ ఆఫ్ ఫ్యామి లీ వేల్ఫేర్ పోగ్రాం ఆఫీసర్ సుజాత సందర్శించారు. ఆస్పత్రిలోని మెటర్నిటీ, లేబర్, పిల్లల వార్డుతో పాటు ఆపరేషన్ థియేటర్‌తో పాటు ఇతర వార్డులను పరిశీలించారు. ఈ వార్డులు వసతుల కల్పనను గురించి వైద్యులు, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శివ శంకర్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. చెత్తను తొలగించండి



పేరుకుపోయిన చెత్తలో ఆవులు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీలో పలుచోట్ల చెత్త పేరుకుపోయింది. ఓ వెంచర్ పక్కన ప్రాంతంలో ఎటు చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. పారిశుధ్య సిబ్బంది కొన్ని రోజులుగా చెత్తను తొలగించకపోవడంతో ఆవులు వచ్చి ప్లాస్టిక్‌ను తింటున్నాయి. అధికారులు స్పందించి పేరుకుపోన్న చెత్తను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు:	ఫోన్ నంబర్ :
సునీల్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్, నిజామాబాద్	96182 10052

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి





మోపాల్‌లో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న జేపీఎస్‌లు.. సిరికొండ మండలంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమ నాలుగేళ్ల ప్రొబేషన్ కాలం ముగిసిందని, ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు మండలకేంద్రంలోని ఎంపీడీవో లింగంకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్ల ప్రొబేషన్ కాలమనే నిబంధనతో 2019 ఏప్రిల్ 12న విధుల్లో చేర్చుకున్నారని తెలిపారు. కానీ 2021 జూలై 15న రాష్ట్ర ప్రభుత్వం జీవోనెంబర్ 26ను జారీ చేస్తూ ప్రొబేషన్ కాలాన్ని మరో ఏడాదిపాటు పొడగించారని తెలిపారు. ఆ తేదీ కూడా 2023 ఏప్రిల్ 11తో ముగిసిందని, నాలుగేళ్ల ప్రొబేషన్ కాలాన్ని పరిగణనలోకి తీసుకుని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. సమస్యను డీపీవో, కలెక్టర్, రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

సమ్మె నోటీసు అందజేత..

సిరికొండ: తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ నారాయణరెడ్డి సమ్మె నోటీసు అందించారు. ఈ నెల 11తో ప్రొబేషన్ గడువు ముగిసిందని, 15 రోజుల నోటీసు పీరియడ్ తర్వాత ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులను జారీ చేయకపోతే ఈ నెల 28నుంచి సమ్మెకు వెళతామని వారు పేర్కొన్నారు. నాలుగేళ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

ఖలీల్‌వాడి: నగరంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం అర్బన్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నగర అభివృద్ధి కోసం రూ.1000కోట్ల నిధులు కేటాయించినట్టు ప్రకటనలు జారీ చేసిందన్నారు. అభివృద్ధిని తెలుసుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ నాయకులపై ఉన్నదన్నారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుని పోరాటాలు నిర్వహించాలన్నారు. నాయకులు ఓమయ్య, ముత్యాలు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలం కబ్జాను అడ్డుకోవాలని వినతి

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పార్కు స్థలం కబ్జాను అడ్డుకోవాలని కాలనీవాసులు శనివారం మున్సిపాల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. నగరంలోని 17వ డివిజన్ రాజీవనగర్ కాలనీలోని వెంచర్‌లో పార్కు స్థలం కబ్జా చేయడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. ఈ వెంచర్‌లో 19 ప్లాట్లు, బీటీ రోడ్డుతో యజమాని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. పార్కు కోసం వదిలిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి మున్సిపాలిటీ భూములను పరిశీలించి రక్షించాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,700	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	56,332	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	క్యాప్సికం	40	60
బెండకాయ	40	60	గాజరుగడ్డ	10	20
జీరకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	15	30	దోసకాయ	15	20
జిర్నిసుకాయ	50	70	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	25	60	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	25	50	చిక్కుడుకాయ	50	70
పుదీనా	25	50			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– రుద్రుడు –(తెలుగు)–10.20
దసరా–(తెలుగు)– 1.25,7.35
విడుదల–పార్ట్–1–(తెలుగు)–4.30,10.35
స్క్రీన్–2– విడుదల–పార్ట్1–10.30
బలగం–1.35
రావణాసుర–4.15
రుద్రుడు–7.25
దసరా–10.25
స్క్రీన్–3– రావణాసుర– 10.40
శాకుంతలం – 1.40,7.20,10.15
బలగం–4.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– విడుదల–పార్ట్–1–1.05,4.10
శాకుంతలం–3డీ– 7.15,10.20
స్క్రీన్–2 – రుద్రుడు–12.35,7.00
దసరా –3.45,10.10
స్క్రీన్–3– విడుదల –పార్ట్–1 – 12.15
3.20, 6.25,9.30
స్క్రీన్–4– రావణాసుర –12.30,3.35,
6.40,9.45

దేవి	రావణాసుర
నటరాజ్	రుద్రుడు
లలితామహల్	దసరా
విజయ్	శాకుంతలం